వర్ష బీభత్సం



వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి ఎమ్మెల్యే, జెడ్‌సీకి సూచనలు చేస్తున్న నగర మేయర్



గణేష్‌నగర్‌లో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



వరద ఉధృతిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్



నాలాలో పడి మృతి చెందిన బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మేయర్ నీలారెడ్డి



ఓఆర్ఆర్ వద్ద స్తంభించిన ట్రాఫిక్



గాజులరామారం బంధం చెరువు తూము వద్ద వరద ఉధృతి



జీడిమెట్ల పైపులైన్ రోడ్డులోని కోణార్క్ ఆస్పత్రి వద్ద జలమయమైన రోడ్డు



గాజులరామారం- షాపూర్‌నగర్ రోడ్డులో రోడామేస్త్రీనగర్ వద్ద కుంగిన రోడ్డు

- కాలనీల్లో పెద్ద ఎత్తున చేరుతున్న వరదనీరు
- పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి చేరిన నీరు
- ముంపు ప్రాంతాల్లో నగర మేయర్, ఎమ్మెల్యే, జెడ్సీ పర్యటన
- అండగా ఉంటామని ముంపు బాధితులకు హామీ



చింతల్ భగత్‌సింగ్‌నగర్‌లో పోటెత్తిన వరద

కుత్బుల్లాపూర్: భారీ వర్షంతో కుత్బుల్లాపూర్ అతలాకుతలమైంది. ప్రధాన రోడ్లపై నీటి ప్రవాహం పొంగిపొర్లడంతో వాహనాలు ఎక్కడి కక్కడే నిలిచిపోయాయి. దూలపల్లి ప్రధాన రోడ్డు, గాజులరామారం ఆలయం సమీపంలో రోడ్డుపై వర్షపు నీరు రావడం వల్ల అటు కూకట్‌పల్లి నుంచి వచ్చే వాహనాలు ఇటు కుత్బుల్లాపూర్ నుంచి వెళ్లే వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. జీడిమెట్ల బస్ డిపో వద్ద ప్రధాన రోడ్డుపై నీరు నిలవడంతో జేసీబీ సహాయంతో రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను జీడిమెట్ల సీఐ పవన్ దగ్గరుండి తొలగించారు.

ఆదుకుంటామని భరోసా..

◆ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అయోధ్యనగర్, సౌభాగ్యనగర్ తదితర ప్రాంతాల్లో గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎమ్మెల్యే వివేకానంద్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత, ఇతర అధికార బృందంతో కలిసి పర్యటించారు. అయోధ్యనగర్‌లో వరదనీరు ఇళ్లలోకి చేరగా బాధితులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. మరో రెండు, మూడు రోజుల పాటు వర్షాలు ఉన్న నేపథ్యంలో మాన్‌సూన్ సిబ్బందితో పాటు ఆయా విభాగాల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు.

ఎప్పటిలాగే నీట మునిగిన ఓక్షిత్ ఎంక్లేవ్..

◆ ఎప్పటిలాగే ఓక్షిత్ నీట మునిగడంతో స్థానికులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఈ ప్రాంతాన్ని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్ పర్యటించి స్థానికులకు భరోసా ఇస్తూ ముందుకు సాగారు. నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో పలు నీటిమునగిన కాలనీలో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు అధికారులతో కలిసి పర్యటించారు. అయోధ్యనగర్, వాజ్‌పేయి నగర్, దత్తాత్రేయనగర్, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉమామహేశ్వరకాలనీ, గోదావరి హోమ్స్ ప్రాంతాల్లో పలు ఇళ్లల్లోకి నీళ్లు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం సమయంలో వర్షం తగ్గడంతో ఊపిరి పీల్చుకున్నారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం..

◆ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్‌లోని పలు ఇళ్లలోకి వరదనీరు ప్రవేశించింది. దీంతో ఇళ్లల్లోని వస్తువులు, నిత్యావసరాలు నీట మునిగాయి. అదే విధంగా సుభాష్‌నగర్, రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సౌభాగ్యనగర్, వెంకట్రామిరెడ్డినగర్‌లలో వరదనీటితో రోడ్లన్నీ కుంటలను తలపించాయి. గాజులరామారం ప్రధాన రోడ్డులోని చిత్తారమ్మ దేవి ఆలయం పరిసరాల్లో వరదనీరు నిలడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మా సమస్య పరిష్కారం అయ్యేదెన్నడు?



చినుకు పడిందంటే కాలనీలో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నాం. ప్లాటు తీసుకునే ముందు కట్టు కాలువ విషయమై మాకు తెలియదు. గత సంవత్సరం నుంచి భారీ వర్షాలు కురవడంతో వీరి బండారం బయటపడింది.

– సూరపరాజు, ఓక్షిత్ కాలనీవాసి

కబ్జాలతోనే వరద ముంపు: శ్రీశైలంగౌడ్

◆ జలమయమైన పలు ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్ పర్యటించారు. గణేష్‌నగర్, ద్వారకనగర్, రామిరెడ్డినగర్, ఓక్షిత ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాలను సందర్శించిన ఆయన నాలాల కబ్జాల వల్లే వరద ముంచెత్తిందని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని మండిపడ్డారు. వరదనీటిలో చిక్కుకున్న ఇళ్ల వాసులకు భరోసా కల్పించిన ఆయన సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నిజాంపేట్‌లో ప్రభుత్వ విప్ పర్యటన..

◆ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, సాయినగర్, రాజీవ్‌గాంధీనగర్, కౌశల్యకాలనీ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజు పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో వరదనీటిని బయటకు పంపేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



చింతల్ భగత్‌సింగ్‌నగర్‌లోని ఓ ఇంట్లో చేరిన నీరు



జీడిమెట్ల సెక్షన్‌లో వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్




గాజులరామారం ప్రధాన రోడ్డు చిత్తారమ్మ ఆలయం వద్ద భారీగా నిలిచి వరదనీరు



అలుగు పారుతున్న గాజులరామారం చింతల్ చెరువు వరదనీరు





వెంకట్రామిరెడ్డినగర్‌లో నాలా నుంచి ఉబికి వస్తున్న వరదనీరు



నదిలా ఓక్షిత ఎన్‌క్లేవ్ రోడ్డు



కేవీఆర్ వ్యాలీస్‌లో రోడ్డుపై నిలిచిన నీరు



సుభాష్‌నగర్ పీఏంకే ఇంజనీరింగ్ పరిశ్రమలో నీరు



గంపలబస్తీలోని ఓ ఇంటి సముదాయంలో చేరిన వర్షపు నీరు



ఇంట్లోకి నీరు చేరడంతో సజ్జపై కూర్చున్న దృశ్యం

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకుంటున్న వి.శారదాశ్రీనివాస్



అపురూపాకాలనీలోని టీవీఆర్ మోడల్‌హై స్కూల్‌లో..

జీడిమెట్ల: కుత్బుల్లాపూర్‌లోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. పలు చోట్ల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సూరారం కాలనీకి చెందిన గణిత ఉపాధ్యాయురాలు వి.శారదా శ్రీనివాస్ మంగళవారం విద్యాశాఖ మంత్రి సబితఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. ఆమె మేడ్చల్ జిల్లా శ్రీరంగవరంలో గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.

ప్రొ. లింబాద్రికి సన్మానం

జీడిమెట్ల: శివశివానీ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆర్.లింబాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివశివానీ మేనేజ్‌మెంట్ ఆయనకు రాధాకృష్ణన్ మెమోరియల్ టీచర్ ఆఫ్ టీచర్స్ పురస్కారంతో సన్మానించింది.



సుభాష్‌నగర్‌లోని వివేకానంద స్కూల్‌లో..



ప్రొఫెసర్ లింబాద్రిని సన్మానిస్తున్న శివశివానీ మేనేజ్‌మెంట్

పెస్టిసైడ్స్ అమ్ముతున్న ముఠా అరెస్టు

జీడిమెట్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన పెస్టిసైడ్ మందులను తయారు చేసి రైతులకు విక్రయిస్తున్న ముఠాను ఎస్‌వోటీ, జీడిమెట్ల పోలీసులు పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని డీసీపీ కార్యాలయంలో డీసీపీ శ్రీనివాసరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలను వెల్లడించారు. వనస్థలిపురానికి చెందిన బిల్లిపల్లి నరేందర్‌రెడ్డి (35) అనే వ్యక్తి అబ్దుల్లాపూర్‌మెట్ హయత్‌నగర్ అగారియా క్రాప్ సైన్సెస్ పేరిట బయోఫార్మా పేరిట పరిశ్రమను నడుపుతున్నాడు.

◆ ఎక్కువ డబ్బు సంపాదించాలన్న ఆశతో నరేందర్‌రెడ్డి ఇదే పరిశ్రమలో తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన మోనో క్రోటోఫాస్, గ్లైఫాస్ఫేట్ పురుగుల మందులను తయారు చేయడం ప్రారంభించాడు. సదరు మందులను దాసరి వెంకటేశ్వరావు(52) అనే వ్యక్తితో కలిసి మార్కెటింగ్ చేయిస్తున్నాడు. మోనోక్రోటోఫాస్ మందులకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో వీరు గుట్టు చప్పుడు కాకుండా మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

ఇలా పట్టుబడ్డారు..

◆ సోమవారం సాయంత్రం నిషేధిత క్రిమిసంహారక మందులను వనస్థలిపురం నుంచి మెదక్ జిల్లా నర్సాపూర్‌కు తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే బాలానగర్ ఎస్‌వోటీ, జీడిమెట్ల పోలీసులు షాపూర్‌నగర్ చౌరస్తాలో తనిఖీలు చేపట్టారు. ఇదే సమయంలో (టీఎస్07 యూకే 4482) టాటా ట్రాలీ వాహనం రావడంతో పోలీసులు సదరు వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా నిషేధిత మందులు బయట పడ్డాయి.



◆ పోలీసులు నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, వాహనం నడుపుతున్న కూరకుల రాజును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 1160 మందు డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీసులు ముగ్గురు వ్యక్తులపై ఇన్‌సెక్టిసైడ్ యాక్ట్ ఐపీసీ 188, 284, 420 సెక్షన్లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన బాలానగర్ ఎస్‌వోటీ, జీడిమెట్ల పోలీసులను డీసీపీ అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేలా చొరవ చూపాలి

చింతల్: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కేంద్రం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసేలా బీజేపీ రాష్ట్ర నాయకులు చొరవ చూపాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. మంగళవారం వరదముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్‌కు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో సరైన సమయంలో తగు నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ విషయమై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. మేడ్చల్ జిల్లా ఎమ్మెస్పీ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు యాదగిరి మాదిగ, మండల సీనియర్ నాయకులు రమేష్ ఉన్నారు.



కూనకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి తెలిపారు. జీడిమెట్ల డివిజన్ సరోజిని గార్డెన్స్‌లో బుధవారం ఉదయం 11.30లకు జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ఆధ్వర్యంలో జరగనున్న సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన కర్నాటక ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తులిసానేజ ముఖ్య నేతలు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా, అనుబంధ సంస్థల నాయకులు హాజరుకావాలన్నారు.

పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

దుండిగల్: గర్భిణులు, చిన్నారులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ దుండిగల్ సెక్టార్ సూపర్‌వైజర్ స్పందన కోరారు. జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొంపల్లిలోని అంగన్‌వాడీ-2 కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పందనతో పాటు డాక్టర్ నందిని వారికి అవగాహన కల్పించారు. ప్రస్తుతం వ్యాపిస్తున్న వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన

రంగారెడ్డినగర్: సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రతతో పాటు దొంగతనాలు నివారించవచ్చని జీడిమెట్ల సీఐ పవన్ అన్నారు. మంగళవారం రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లోని కమ్యూనిటీ హాలులో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై జీడిమెట్ల పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు రూ. లక్ష విరాళంగా అందజేశారు. అదే విధంగా శ్రీనల్లపోచమ్మ ఆలయ కమిటీ, శ్రీరామలింగేశ్వర ఆలయ కమిటీ, స్వామి వివేకానంద్ యూత్ కమిటీలు రూ.10వేల చొప్పున, సంక్షేమ సంఘం రూ.5వేలను సీసీ కెమెరాల ఏర్పాటుకు అందజేశారు.

'హ్యాక్ ఫర్ చేంజ్'లో సత్తాచాటిన ఎంఎల్ఆర్ఐటీ



విద్యార్థులను అభినందిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

దుండిగల్: దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. టీ-హబ్, గూగుల్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన «హ్యాక్ ఫర్ చేంజ్»లో సత్తాచాటారు. సీఎస్ఐటీ మూడో సంవత్సరం విద్యార్థులు మహ్మద్ కామిల్ మిర్జా, అరుణ్ ఆదిత్య, తనిష్క్ అగర్వాల్ బృందం తయారు చేసిన మొబైల్ యాప్ రెండో స్థానంలో నిలిచింది. 270 జట్లు పోటీ పడగా ఎంఎల్ఆర్ఐటీ విద్యార్థులు రెండోస్థానంలో నిలిచి రూ.లక్ష బహుమతిని గెలిచారు. వీరిని మంగళవారం కళాశాలలో కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయంలో సాంకేతికతను ఉపయోగించి అధిక దిగుబడి సాధించడమే కాకుండా నాణ్యమైన పంటలను వేసే విధంగా ఈ యాప్ దోహదపడుతుందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రావు, డైరెక్టర్ అనుశ్రీయారెడ్డి, ప్లేస్‌మెంట్ హెడ్ రవిచంద్రం, వివిధ విభాగాల హెచ్‌ఓడి లు సుభాషిణి, రాజశేఖర్‌రెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు.